# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం 24 | జనవరి, 2026 | పేజీలు :08


## జనగామ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలి



వివరాలు మెయిన్‌లో...

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం:మంత్రి సీతక్క





**ప్రజాపక్షం/పాలకుర్తి:** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత లక్ష్యమని రాష్ట్ర పంచాయతిరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా శక్తి శ్రీ సోమేశ్వర లక్ష్మినరసింహస్వామి కళ్యాణ మండపంను డీఆర్‌డీఏ కు అప్పగించగా రూ.47లక్షలతో నిర్మించిన డైనింగ్ హాల్‌ను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితో కలిసి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను మహిళాభివృద్ధికి ఇస్తుందన్నా రు. ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, సోలార్ పవర్ ప్లాంట్‌లు, పెట్రోల్ బంకులు, మహిళలకు వడ్డీలేని రుణాలు, అద్దెకు బస్సులు అందిస్తుందన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, చిన్న వ్యాపారాలు, కుటీర పరిశ్రమలను ప్రో త్సహించడం అని తెలిపారు. కోటి మంది మ హిళలను కోటీశ్వరులను చేసేందుకు జిల్లాలో ని పలు మండలాలలో వనితా టీ స్టాల్‌లను ఏ ర్పాటుచేశామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప ర్మార్ పింకేష్ కుమార్, డీఆర్డీవో వసంత, అదనపు పీడీ నూ రొద్దీన్, తహాశిల్దార్ సరస్వతి, ఎంపీడీవో వేదవతి, డీపీఆర్వో పల్లవి, మార్కెట్ చైర్‌పర్సన్ మంజుల, భాస్కర్, పాల్గొన్నా రు.

**సోమన్నను దర్శించుకున్న మంత్రి సీతక్క**

రాష్ట్ర పంచాయితిరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) శుక్రవారం శ్రీ సోమేశ్వర లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితో కలిసి పూజలు చేశారు. ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఆలయ పూజారులు మంత్రి సీతక్కకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధి పరిసరాలను పరిశీలించారు. ఆమె వెంట డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, తహశిల్దార్ సరస్వతి, ఎంపీడీవో వేధవతి, మార్కెట్ చైర్‌పర్సన్ లావుడ్య మంజుల భాస్కర్, దేవస్థానం ఏవో లక్ష్మి ప్రసన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా



వివరాలు మెయిన్‌లో...

## 'మిషన్ ఎక్సలెన్స్' ప్రారంభించిన కలెక్టర్



మడికొండ గురుకులంలో జెఇఇ, ఐఐటి కోచింగ్

**ప్రజాపక్షం/కాజీపేట :** జిల్లాలోని విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేకంగా రూపొందించిన జెఇఇ,, ఐఐటి, నీట్, ఎప్ సెట్ కోచింగ్ – "మిషన్ ఎక్సెలెన్స్" కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలికలు)లో శుక్రవారం ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులలో ప్రతిభ కనబరిచిన టాపర్లను ఎంపిక చేసి, మొత్తం 80 మంది విద్యార్థులకు (40 బాలికలు, 40 బాలురు) ఎంపిసి, బైపిసి గ్రూపులలో జెఇఇ,, ఐఐటి, నీట్, ఎప్ సెట్ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు.ఈ శిక్షణ శిబిరాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ప్రతిభలో ఏ మాత్రం తక్కువ కాదని, సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన కోచింగ్ లభిస్తే జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉన్నత ర్యాంకులు సాధించగలరని తెలిపారు. ఈ లక్ష్యంతోనే "మిషన్ ఎక్సెలెన్స్" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. 70 రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణ శిబిరంలో అనుభవజ్ఞులైన కేఎంసీ, నిట్ ప్రొఫెసర్లు, జిల్లాలోని సీనియర్ కళాశాల అధ్యాపకుల ద్వారా అకడమిక్ శిక్షణ, మోడల్ పరీక్షలు, డౌట్ క్లియరింగ్ సెషన్లు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అజ్మీరా గోపాల్ ఆధ్వర్యంలో, జిల్లా సమన్వయ అధికారి, మడికొండ కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల బాలురు – వర్ధన్నపేట ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బంది కలగకుండా రవాణా ఏర్పాట్లు



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మేడారం వెళ్లే భక్తులకు రవాణా పరమూన ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాటారం నుండి మహా ముత్తారం వరకు భూపాలపల్లి నుండి గొల్ల బుద్దారం వరకు ఆర్‌అండ్‌బీ రహదారుల పరిస్థిని పరిశీలించారు.ఈ సందర్భంగా రహదారుల మరమ్మత్తులు గుంతలు పూడ్చివేత,రోడ్డు వెడల్పు,సైన్ బోర్డుల ఏర్పాటు,వీధి దీపాల నిర్వహణ అంశాలపై అధికారులకు పలు సూచనలు చేసారు.అనంతరం కమలాపూర్‌లో జరగనున్న మినీ మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించారు.భక్తులకు అవసరమైన త్రాగు నీరు,విద్యుత్,మరుగుదొడ్లు,పారిశుద్యం,పార్కింగ్,సౌకర్యాలను సమృద్ధిగా కల్పించాలని,భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు.జాతర సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చే భక్తులకు రవాణా నియంత్రణ,ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పిని చేయాలని అన్నారు.మినీ మేడారం ఆలయ పూజారులకు భవన నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని సంబందిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.నిర్ణీత గడువులోగా భవన నిర్మాణ పనులు నాణ్యతతతో పూర్తి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి ఇంజనీర్ రమేష్,తమసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గుండాగిరిని సహించం : పల్లా

**ప్రజాపక్షం/జనగామ :**కాంగ్రెస్ నాయకుల గుండాగిరిని సహించబోమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పర్యటన సందర్భంగా కొందరు కాంగ్రెస్ నాయకులు కల్లుతాగిన కోతుల్లా వ్యవహరించారని మండిపడ్డారు. శుక్రవారం ఆయనొక ప్రకటన చేస్తూ జనగామ ప్రశాంత వాతావరణాన్ని చెడగొడుతున్నారని, ఇది సరియైన పద్ధతి కాదన్నారు. అభివృద్ధి పనుల ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి సీతక్కకు స్వాగతం పలకడంతో పాటు వాలువాతో సత్కరించామన్నారు. బతుకమ్మ కుంటకు సైతం మున్సిపల్ నిధుల నుండి అభివృద్ధి చేశామని, గత బిఆర్ఎస్ హయాంలోనూ వైకుంతధామానికి 25 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందన్నారు.

## ఓటు పౌరుని హక్కు

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో తహశిల్దార్ మహిపాల్ రెడ్డి బస్టాండ్ ఆవరణలో ఓటర్లచే ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతం, జాతి, కులం, వర్గాలకు అతీతంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని ప్రజలకు నచ్చిన వారిని ఎన్నుకునే విధంగా ఓటు ద్వారా ప్రజలకు అవకాశం ఇచ్చారన్నారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన వారందరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశిల్దార్ రామారావు, ఆర్ఐ ఆంధ్రయ్య, సత్యం, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

## వసంత పంచమి వేడుకల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని బచ్చన్నపేట మండల కేంద్రంలోని అంజయ్యనగర్‌లో అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీడబ్ల్యూవో కోదండరాములు, జీసీడీవో గౌసియాబేగం హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే పిల్లలకు చదువుతో పాటు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించి పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో పూర్ణిమ, మండల సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సిఐని సన్మానించిన ప్రముఖులు

**ప్రజాపక్షం/కమలాపూర్:**కమలాపూర్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పనిచేసి బదిలీ పై వెళ్తున్న హరికృష్ణకి వీడ్కోలు తెలిపి, అదే స్థానంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. నవీన్ కి స్వాగతం పలుకుతూ కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ తో పాటు వ్యవసాయ మార్కెట్ బృందం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి హజరుకాగా, సన్మానం చేసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుతదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క పర్యటన ఉద్రిక్తం

### కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణుల తోపులాట

### చిచ్చురేపిన ప్రోటోకాల్ రగడ

**ప్రజాపక్షం/జనగామ:**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క ) జనగామ పర్యటణ ఉధ్రిక్తంగా జరిగింది. కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణులు అత్యుత్సాహం ప్రదర్శించాయి. ఇరు వర్గాల మద్య తోపులాట జరిగింది. దీనికి ప్రధాన కారణంలో ప్రోటోకాల్ సమస్య కాగా పోలీస్‌ల వైఫల్యం కొట్టొచ్చినట్లు కేనిపించింది. చివరకు మంత్రి అసహానానికి గురైన పరిస్థితి. శుక్రవారం జనగామ జిల్లాలో మంత్రి సీతక్క సుడగాలి పర్యటణ చేశారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా పాలకుర్తిలో సోమేశ్వర లక్ష్మి నర్సింహ్మస్వామి పంక్షన్‌హాల్‌ను ప్రారంభించి మహిళలతో మాట్లాడారు. దొడ్డి కొమురయ్య, సాకలి ఐలమ్మ, పర్వాయి పాపన్న విగ్రహాల ఆవిష్కరణ సందర్భంగా సీతక్క కొబ్బరి కాయ కొట్టగా పల్లా కొబ్బరికాయ కొట్టి మాజీ కౌన్సిలర్‌తో కొట్టిస్తున్న నేపథ్యంలో ప్రోటోకాల్ లేనివారితో ఎలా కొబ్బరికాయ కొట్టిస్తారంటు కాంగ్రెస్ శ్రేణులు ప్రశ్నించారు. పల్లా గోబాగ్ అంటు నినాదాలు చేశారు. అక్కడి నుండి జనగామ చౌరస్తాలో సూర్య నమస్కారాల విగ్రహాల ప్రారంభం సందర్భంగా మంత్రి సీతక్క, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి ప్రారంభిస్తున్న నేపథ్యంలో పక్కనే ఉన్న



కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డిని పల్లా రాజేశ్వర్‌రెడ్డి మందలించడంతో పాటు ఈయనను ఇక్కడి నుండి పంపించాలని వేలు చూపిస్తూ హేలన చేయడంతో ప్రశాంత్‌రెడ్డి అసహనానికి గురయ్యారు. ఈ క్రమంలో పల్లా నోట బూత్ మాట వచ్చిన పరిస్థితి. దీనితో కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి మరింతగా ఆగ్రహం వ్యక్తం చేయడంతో బిఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. ప్రతిగా కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశాయి. ఇరు వర్గాల మద్య స్వల్ప తోపులాట జరిగింది. ఆ తరువాత బతుకమ్మ కుంటలో అభివృద్ధి పనుల ప్రారంభం, బుద్ద విగ్రహం ప్రారంభం సందర్భంగా కొమ్మూరి అనుచరులు నినాదాలు చేశారు. అనంతరం గెస్ట్ హౌస్ వద్ద నమస్తే విగ్రహాన్ని ప్రారంభించి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారంభం సందర్భంగా కూడా బిఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేసుకున్నారు.దీనిలో పోలీసులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వాహనాన్ని తెప్పించి పంపించారు.

**పోలీస్ వైఫల్యం**

మంత్రి సీతక్క పర్యటన సందర్భంగా పోలీస్‌ల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. పైగా పోలీసులు ఇరు వర్గాలు ఘర్షణ పడుతున్న నేపథ్యంలో ప్రేక్షక పాత్ర పోషించినట్లు కనిపించిది. జనగామ సిఐ సత్యనారాయణరెడ్డి మినహా డిసిపి, ఎసిపి స్థాయి అధికారులు సైతం ముందుచూపుగా వ్యవహరించకపోవడం, సంఘటన జరిగిన క్రమంలో నినాదాలు చేసేవాళ్లను కట్టడి చేయకపోవడంతోనే శుక్రవారం మంత్రి పర్యటన ఉద్రిక్తంగా జరగడానికి కారణమన్న విమర్శలు వెల్లువెత్తాయి.

పల్లా నోట బూత్ మాట జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ యూత్ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డిని బూత్ మాట అనడంతోనే ఈ ఘర్షన వాతావరణం చెలరేగినట్లు తెలుస్తుంది. పల్లా రాజేశ్వర్‌రెడ్డి బూత్ మాట అనడంతో ప్రశాంత్‌రెడ్డి ప్రతిగా తిట్టడం, మీది, మీదికి వెళ్లడం, బిఆర్ఎస్ శ్రేణులు హేలన చేయడం, జనగామ గడ్డా పల్లా అడ్డా అంటు నినాదాలు చేస్తూ రెచ్చగొట్టడం వంటివి జరిగినట్లు చర్చ జరిగింది.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే భూపాలపల్లి అభివృద్ధి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భూపాలపల్లి అభివృద్ధి టిఆర్ఎస్ ప్రభుత్వం లోనే జరిగిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు కార్లమార్క్స్ కాలనీలో భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, టిఆర్ఎస్ ప్రభుత్వంలోని భూపాలపల్లి అభివృద్ధి చెందిందని, ఒక్కసారి మనం ఆలోచన చేయాలి. భూపాలపల్లి కు గ్రామంగా ఉండేదని జిల్లా ఏర్పాటు చేసిన ఘనత టిఆర్ఎస్ అన్నారు. నేను మొదటి సారి ఎమ్మెల్యే అయినప్పుడు హన్మకొండ నుండి భూపాలపల్లికి రావాలంటే పెద్ద పెద్ద బొందలు ఉన్న రోడ్లు ఉండేదని, భూపాలపల్లిని సరిగ్గా అభివృద్ధి చేయాలని ఆలోచన చేసి గ్రామ పంచా యతీ గా ఉన్న భూపాల పల్లిని నగర పంచాయతీ చేసి కొన్ని గ్రామాలను భూపాలపల్లి లో కలిపి మున్సిపా లిటీ చేయడం జరిగిందన్నారు. దానివల్లనే ఇంత అభివృద్ధి జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజలకు మాయ మాటలు చెప్పి గెలిచిందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోఈ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, మీ అమూల్య మైన ఓటు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## మూల మలుపుల వద్ద జాగ్రత్తగా వాహనాలు నడపాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**మేడారం జాతర సందర్భంగా భక్తుల రాకపోకల సౌలభ్యం భద్రతను దృష్టిలో ఉంచుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ నార్లాపూర్ నుండి భూపాలపల్లి, నార్లపూర్ నుండి కాల్వపెల్లి మీదుగా కాటారం వరకు ఎగ్జిట్ మార్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మేడారం నుంచి నార్లాపూర్ మీదుగా భూపాలపల్లి వచ్చే మార్గంలో మూల మలుపులు అధికంగా ఉన్నందున వాహనదారులు అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. మూల మలుపుల వద్ద వాహనదారులకు ముందుగా హెచ్చరికలు అందించేలా అవసరమైన ఇండికేషన్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే జాతర సమయంలో పశువులను, రోడ్లపైకి రాకుండా చూడాలని వాటివల్ల రోడ్డు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వాటిని రాకుండా చూడాలని ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఓటర్ ఓటు హక్కు వినియోగించుకోవాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్ గా తమ పేరు నమోదు చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పిలుపునిచ్చారు. ఈ నెల 25న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందితో కలెక్టర్ స్నేహ శబరిష్, ఓటర్లతో దేశ పౌరులుగా మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతాం. కులం, మతం, జాతి, వర్గం, భాషాపరమైన ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తాం' అని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు, ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ప్రతి ఏటా జనవరి 25ను జాతీయ ఓటర్ల నిర్వహిస్తోందన్నారు. దినోత్సవాన్ని ప్రజాస్వామ్య దేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన, ఎక్కువ మంది ఆదరణను పొందిన పాలకులను మన ప్రజాప్రతినిధులుగా ఎన్నుకునేందుకు ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు.ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ రవి, డిఆర్డీఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## భక్తులకు నాలుగు కేంద్రాల నుండి ఆర్‌టిసి సేవలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**మేడారం మహా జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం భూపాలపల్లి డిపో పరిధిలో నాలుగు కేంద్రాల నుండి ఆర్టీసి సేవలు అందించనున్నట్లు భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో భూపాలపల్లి బస్ స్టేషన్ నుండి, కాటారం మండల కేంద్రంలోకాళేశ్వరం వెళ్లే మార్గంలో గల బస్ స్టేషన్ నుండి, కాళేశ్వరంలోకాళేశ్వర బస్ స్టేషన్ నుండి, అలాగే మహారాష్ట్రలోని సిరోంచా బస్ స్టేషన్ పక్కన ఉన్న పార్కింగ్ ప్రదేశం నుండి మేడారం అమ్మవారి గద్దెల వరకు మొత్తం 80 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. భూపాలపల్లి కేంద్రం నుండి ఈ నెల 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు కొనసాగుతుందని, మిగిలిన కాటారం, కాళేశ్వరం, సిరోంచా కేంద్రాల నుండి ఈ నెల 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆమె వివరించారు. ప్రత్యేక కేంద్రాల నుండి బస్సు చార్జీల వివరాలను ఈ సందర్భంగా ఆమె వెల్లడించారు. భూపాలపల్లి నుండి మేడారం వరకుపెద్దలకు రూ. 230, పిల్లలకు రూ.140 కాటారం నుండి మేడారం వరకుపెద్దలకు రూ.290, పిల్లలకు రూ.180 కాళేశ్వరం నుండి మేడారం వరకుపెద్దలకు రూ. 360, పిల్లలకు రూ.210 సిరోంచా కేంద్రం నుండి మేడారం వరకు పెద్దలకు రూ.400, పిల్లలకు రూ.230 ఉంటాయని ఆమె తెలిపారు. మేడారం ప్రత్యేక బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సదావకాశాన్ని భూపాలపల్లి జిల్లా మరియు పరిసర ప్రాంతాల భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని డిపో మేనేజర్ సూచించారు.

## ఈనెల 26, 27న సుమతిరెడ్డిలో శ్రీథమ్ 2కె26 వేడుక

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హసన్ పర్తి మండలం అనంతసాగర్ లోని సుమతి రెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతి సంవత్సరం నిర్వహించే సాంస్కృతిక ఉత్సవం శ్రీథమ్ 2కె26 కార్యక్రమాన్ని ఈనెల 26, 27 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ. రాజశ్రీ రెడ్డి తెలిపారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీథమ్ విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే ఒక అద్భుతమైన వేదిక అని సంగీతం, నృత్యం, సాహిత్యం, నాటకం, ఫ్యాషన్ వంటి వివిధ విభాగాల్లో యువత తమ ప్రతిభను ప్రదర్శింపనించేందుకు ఈ ఉత్సవం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, అంతేకాకుండా సృజనాత్మక, న్యాయకత్వ లక్షణాలు, సాంస్కృతిక అవగాహన పెంపొందించడమే ఈ ఉత్సవ ప్రధాన లక్ష్యమని అన్నారు.అలాగే సాంప్రదాయ దినోత్సవం జరుపుతారని, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాదరణలో పాల్గొని, పాటలు, నృత్యాలు, ఫ్యాషన్ రీల్స్ వంటి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ శ్రీథమ్ ప్రోగ్రాంకి ముఖ్య అతిథులుగా ప్రముఖగాయకులు కశ్యప్ పాల్గొంటారని తెలిపారు. అంతేకాకుండా వారి ట్రెండింగ్ పాటలు, మెలోడీ నంబర్స్, ఎనర్జిటిక్ బీట్ లతో కూడిన లైవ్ పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయనుందని తెలిపారు. ప్రఖ్యాత లైవ్ మ్యూజిక్ గ్రూప్ బ్రాండ్ అరోబి వేదికపై లైవ్ ఇన్ స్ట్రుమెంట్, రిథమ్, స్టేజ్ ప్రెజెన్స్ ఉన్నదని తెలిపారు. ఈ లైవ్ మ్యూజిక్ నైట్ ద్వారా విద్యార్థులు ఒత్తిడిని మరిచి ఉత్సాహంతో, ఆనందంతో, సంగీతాన్ని ఆస్వాదించే అవకాశం ఉందని తెలిపారు. కన్వీనర్, కో కన్వీనర్ జె. వేదిక, ఏవో జీ. వేణుగోపాల్ స్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/గూడూరు;**మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఆదేశాలతో సీతానాగరం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాసాడి మల్లేష్ ఈధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన బోడ స్వాతి తండ్రి మాన్నింగ్ అనార్యోంతో హాస్పటల్‌లో ఉండగా సీఎం సహాయ నిధి నుండి 82.000 చెక్కును గ్రామసర్పంచ్ భూక్య మంగీలాల్ చేతుల మీదగా శుక్రవారం వారికి అందించారు. ఈసందర్బంగా సర్పంచ్ భూక్య మంగీలాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య వ్యవసాయ పంగాలకు అధిక ప్రాధాన్యతను నిస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ తాతారెడ్డి నరేందర్‌రెడ్డి వార్డు సభ్యులు మహెందర్ కాంగ్రెస్ పార్టీ నాయకలు తాతారెడ్డి జలంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్నీ పెంచే విషయంలో తల్లిదండ్రుల చొరవ



**ప్రజాపక్షం/గూడూరు;**వచ్చే పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడంలో తల్లిదండ్రులు చొరవ తీసుకొని చదివించాలని గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ పరశురాములు అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమానికి పిన్సిపాల్ ఆర్ పరశురాములు అధ్యక్షత వహించారు. ఈసందర్బంగా విద్యార్థుల యొక్క తల్లి దండ్రులు అధిక సంఖ్యలో మీటింగ్ హాజరై తమ పిల్లల ప్రగతిని అధ్యాపకుల ద్వారా తెలుసుకున్నారు.ఈసందర్బంగా ప్రిన్సిపాల్ ఆర్ పరశురాములు మాట్లాడుతూ రాబోయే పరీక్షలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడంలో తల్లిదండ్రులు ఇంటి దగ్గర ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులు శ్రీధర్ సింగ్ చిట్టిబాబు రమేష్ కృష్ణ మహేందర్ గీత అనురాధ రవికుమార్ సతీష్ మమత శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ బ్యాటరీలను మాయం చేసిన దొంగలు

**ప్రజాపక్షం/వాజేడు:**ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని 163 జాతీయ రహదారి విస్తరణ పనులు చేపడుతున్న టిప్పర్లు ప్రతిరోజు రాత్రి జగన్నాధపురం గ్రామం వద్ద నిలువ చేస్తారు. ప్రతిరోజు లాగే గురువారం రాత్రి కూడా పార్కింగ్ చేసినారు గుర్తు తెలియని దొంగలు రాత్రి ఐదు టిప్పర్ల కు చెందిన 10 బ్యాటరీలను దొంగిలించినారు. వాటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని బాధితులు తెలిపారు. దీనిపై వాజేడు పోలీస్ స్టేషన్లో కంపెనీవారు ఫిర్యాదు చేశారు.

# ఉమ్మడి జిల్లాను సందర్శించిన కర్ణాటక యువకులు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మై భారత్ – వరంగల్, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంత రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమంలో భాగంగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన 40 మంది యువతీ యువకులు ఉమ్మడి వరంగల్ జిల్లాని సందర్శించారు.ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక ప్రదేశాలను సందర్శించి వాటి ప్రాముఖ్యతను తెలుసుకోవడంతో పాటు, వడ్డేపల్లి పల్లా రవీందర్ రెడ్డి భవన్‌లో నిర్వహించిన యువత మధ్య పరస్పర అవగాహన సదస్సులో పాల్గొన్నారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, భారత్ వివిధ రాష్ట్రాల సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలతో సమృద్ధిగా



ఉందని, ఇలాంటి యువజన మార్పిడి కార్యక్రమాలు దేశ సమైక్యత, జాతీయ ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. యువత దేశ భవిష్యత్తు అని, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మై భారత్ వరంగల్ ఉప సంచాలకులు చింతల అన్వేష్, వాలంటీర్లు సురేష్, నవీన్, కర్ణాటక రాష్ట్ర యువజన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

**ప్రజాపక్షం/గూడూరు;** ఉద్యోగులు ఎదుర్కోంటున్న న్యాయ సమ్మతమైన సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిజిఓ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రఫీ డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారులు సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ఓ కార్యాలయంలో ఐడిఓసిఈసీ సమావేశంకి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రఫీ అధ్యక్షతన జరిగింది.ఈసమావేశానికి టీజీవో జిల్లా సంఘం సభ్యులు టీజీవో ఫోరం కార్యవర్గ సభ్యులు టిజిఓ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సంఘం బలోపేతం ఎద్యోగుల సంక్షేమం ఉద్యోగులు ఎదుర్కోంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు.ఈసందర్బంగా వారు పలు డిమాండ్లను పిఆర్సి ఫిట్మెంట్ పెండింగ్ డిఏ పెండింగ్ బిల్లుల



చెల్లింపు హెల్త్ కార్డులు ద్వారా క్యాష్ లెస్ వైద్య సదుపాయం పెన్షనరీ బెనిఫిట్స్ జిల్లా కేంద్రాల్లో హెచ్ ఆర్ ఏ పెంచుట జిల్లా అసోసియేషన్కు శాశ్వత స్థలాన్ని కేటాయించిన జిల్లాలోని అధికారులు వినియోగిస్తున్న అధ్యవాహనాలకు సంబంధించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు.అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మహబూబాబాద్ జిల్లా రూపోందించిన నూతన సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అధికారులు అన్ని విభాగాలలో శక్తివంచన లేకుండా పనిచేసి జిల్లాలు అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ఈకార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూనం శ్రావణ్‌కుమార్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని రెండవ వార్డులో మాజీ కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్, తూనం శ్రావణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో వరంగల్‌లోని అజర ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ మోనిషాలు షుగర్, బీపీ, బరువు, రక్త పరీక్షలతో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



సమాజంలోని ప్రతీ ఒక్కరూ తమ తమ ఆరోగ్యంపై దృష్టి పెడుతూ ఆహార నియమాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అజర హాస్పిటల్ సీనియర్ మార్కెటింగ్ ఏరియా మేనేజర్ తరాల సందీప్, కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి బిక్షంగౌడ్, తూర్పాటి రాంబాబు, చంటి, షబీర్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాల మిత్రల సేవలను రైతులు వినియోగించుకోవాలి

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరము



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని జవహర్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ములుగు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరము నిర్వహించడం జరిగినది. ఈ శిబిరమును సర్పంచ్ డాక్టర్ బానోత్ జైల్ సింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ శిబిరమునకు 62 పశువులు రాగా వాటికి స్థానిక డాక్టర్ మహతి గర్భకోశ వ్యాధి నిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ మహతి మాట్లాడుతూ లింగ నిర్ధారణ చేసిన ఆడ దూడలు పుట్టే స్కీము గోపాల మిత్రల వద్ద అందుబాటులో ఉన్నదని రైతులు వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ ఈ.ఓ. సంపత్ రావు మాట్లాడుతూ పాడి రైతులు చూడి నిలువని పశువులు ఏమైనా ఉంటే ఇటువంటి క్యాంపులలో చూడినిచ్చే విధంగా చూసుకోవాలని అదేవిధంగా పాడి పశువులకు విధిగా పచ్చిగడ్డి, మినరల్ మిక్చర్ అందించాలని కోరడం జరిగింది. ఈ శిబిరానికి ములుగు డి.వి.ఎ.హెచ్.ఓ కొమురయ్య , ఏ.డి లు రఘుబాబు, గోపాలకృష్ణ, డాక్టర్లు నవత, శ్రీనిధి స్థానిక గోపాలమిత్రల సూపర్వైజర్ ఏ ఆయిలుమల్లు స్థానిక గోపాలమిత్రలు శనిగరపు గణేష్, రాజేందర్ లతోపాటు ఉపసర్పంచ్ కృష్ణ, కారోబార్ తులసిమొగ్గ కిషన్, రైతులు రవీందర్ రెడ్డి,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ‘‘పరాక్రమ దివస్’’

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయనను ఘనంగా స్మరించుకుంటూ శుక్రవారం దేశవ్యాప్తంగా పరాక్రమ దివస్ గా నిర్వహించుకుంటున్నామని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ తెలిపారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అజాద్ హింద్ సేనను స్థాపించి స్వాతంత్ర్య సమరంలో అసమాన ధైర్యాన్ని ప్రదర్శించిన నేతాజీ భారత చరిత్రలో చిరస్మరణీయ నాయకుడని అన్నారు.“నాకు రక్తం ఇవ్వండి మీకు స్వాతంత్ర్యం ఇస్తాను” అన్న ఆయన నినాదం కోట్లాది భారతీయుల్లో దేశభక్తి జ్వాలను రగిలించిందని పేర్కొన్నారు.దేశం కోసం ఆలోచించే ధైర్యం, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, సమాజ బాధ్యత పట్ల చైతన్యం యువతలో పెంపొందాలని నేతాజీ ఆశించారని తెలిపారు. స్వార్థాన్ని విడిచి దేశహితం కోసం నిలబడినప్పుడే భారతదేశం బలమైన దేశంగా అవతరిస్తుందని ఆయన యువతకు బోధించిన మార్గమని గుర్తు చేశారు.

# సిఎంకు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/పరకాల :** ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశంలో పాల్గొనడానికి వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అక్కడికి తెలుగు వారు ఘన స్వాగతం పలికారు. స్విట్జర్లాండ్ లోని దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశం జరుగుతున్న విషయం తెలిసింది. స్విట్జర్లాండ్ లోని జ్యూరిక్ ప్రాంతంలో గత దశాబ్ద కాలంగా నివసిస్తున్న తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండ జిల్లాలోని శాయంపేట మండలంలో గల పత్తిపాక గ్రామానికి చెందిన చిట్టి రెడ్డి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. చిట్టిరెడ్డి రాజేందర్ రెడ్డి అక్కడ నివసిస్తున్న తెలుగువారికి ప్రాతినిధ్యం వహించారు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి వారు ఘన స్వాగతం పలికారు తెలంగాణలో అమలు జరుగుతున్న సంక్షేమం అభివృద్ధి పట్ల అక్కడ తెలుగువారు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని రాజేందర్ రెడ్డి తెలిపారు అంతర్జాతీయ వేదికల మీద తెలంగాణ ప్రతిష్టను పెంచే విధంగా చూపుతున్న చొరవను జ్యూరిక్ తెలుగు సమాజం గుర్తించి ప్రశంసించిందని రాజేందర్ రెడ్డి తెలిపారు. స్విట్జర్లాండ్ లోని జ్యూరీక్ లో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన తెలంగాణ ప్రజలు నివసిస్తున్నట్లు రాజేందర్ రెడ్డి తెలిపారు.

# రోడ్డుప్రమాదాలు మానవుల నిర్లక్ష్యం వల్లే: సిఐ




**ప్రజాపక్షం/హసన్ పర్తి:** రోడ్డుప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లేజరుగుతున్నాయని సిఐ చేరాలు అన్నారు. రోడ్డు భద్రతే లక్ష్యంగా అరైవ్ , ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం హసన్ పర్తి సర్కిల్ కార్యాలయాసమావేశం ప్రాంగణంలోసర్పంచులకు, ఉపసర్పంచులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తమ సర్కిల్లోని నూతన సర్పంచులకు, ఉప సర్పంచులకు తమ గ్రామాలకు వెళ్లే రహదారులకు ఇరువైపులా చెత్త చెదారంతో పాటు ముల్లకంపలు తొలగించాలని కోరారు. రహదారుల్లో ఉన్న గుంతలను తమ సిబ్బందితో పూడ్చి వేయాలని సూచించారు. తమ గ్రామ సభలలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలు మానవుల నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంతో ట్రాఫిక్కు నిబంధనలు పాటించకపోవడం మూలంగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని ,హెల్మెట్ ,సీటు బెల్టు వాడకంలో అలసత్వం వంటి కారణాల కారణాలే ప్రమాదాలకు దారితీస్తున్నాయని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని లైసెన్సులు లేకుండా వాహనాలు నడపొద్దని, వాహనాలు నడిపేటప్పుడు సంబంధిత సంబంధిత వాహన పత్రాలు తప్పకుండా తమ దగ్గర ఉంచుకోవాలని వివరించారు. పరిస్థితి మార్చేందుకు శిక్షలతోపాటు అవగాహన అత్యంత అవసరమని భావించి అరైవ్ , ఆలైవ్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఎస్ ఐ లు దేవేందర్ ,రవికుమార్ ,హసన్ పర్తి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు చల్లా రాకేష్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ,ప్రతిజ్ఞ

**నడికూడ/ప్రజాపక్షం:** నడికూడ మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల నందు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్ల బాధ్యతను తెలియజేస్తూ,ప్రతిజ్ఞ చేశారు. స్కూల్ పిల్లలతో మండల కేంద్రములో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు అవశ్యకత పై అవగాహన కల్పించారు.ఓటర్ల దినోత్సవంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్,కార్యాలయ సిబ్బంది,మండల విద్యాశాఖ అధికారి,ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నుల పంపిణీ

**ప్రజాపక్షం /ఎల్కతుర్తి:** హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు శుక్రవారం సరస్వతీ జన్మదినము( వసంత పంచమి) పురస్కరించుకొని, ఎల్కతుర్తి మండలం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ వల్భాపూర్ నందు చదువుతున్న 41 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ సరస్వతీ దేవి జ్ఞానానికి ప్రతీక అని, ఆమె ఆశీస్సులతో విద్యార్థులు జ్ఞానవంతులుగా ఎదగాలని తెలిపారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మధురమ్మ ట్రస్ట్ వారు వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు బుక్కులు,పెన్నులు ఇవ్వడం అభినందనీయమని, ట్రస్టు సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము వెంకట సుహాసిని శోభారాణి, పద్మలత, కళ్యాణి,రమాదేవి, అఖిల, విద్యార్థులు పాల్గొన్నారు.

## జానపద గిరిజన విజ్ఞానపీఠంలో వసంతపంచమి



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ హంటర్ రోడ్డులోని తెలుగు విశ్వవిద్యాలయం జానపదగిరిజన విజ్ఞానపీఠంలో శుక్రవారం వసంతపంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న సరస్వతి అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి వసంతపంచమి విశిష్టతను వివరించారు. డాక్టర్ గడ్డం వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు కృషితో ఉన్నతవిద్యలను అభ్యసించి వారికి నచ్చిన రంగాలలో అత్యున్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఠం జూనియర్ అసిస్టెంట్ అమేర్ అలీఖాన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసాని సురేష్, డాక్టర్ చూరేపల్లి రవికుమార్, అబ్బు గోపాల్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా సతీష్, బుక్ బేరర్ సిద్దోజు సునంద, సిబ్బంది ఆంజనేయులు, అశోక్, సులోచన, కస్తూరిబాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం



**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలంలోని నాగారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని నూతనంగా చేరిన విద్యార్థులకు సాంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నామవరపు లక్ష్మీ ప్రియ, ఉపాధ్యాయులు యజ్జు అవినాష్, పొనకంటి పద్మల చొరవతో పురోహితులు ఉప్పల లక్ష్మణ్ సమక్షంలో ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. పొనకంటి సిద్విన్, భూంబ్యుల రీషిక, కొంగ చతుర్వేద్ లకు శ్రీ, ఓం, అ, ఆ అక్షరాలతో గురుబ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరః శ్లోకంతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి వసంత పంచమి రోజున నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించడం అనవాయితీగా కొనసాగిస్తున్నామని, సరస్వతి అమ్మవారి కటాక్షంతో విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎండి నజీమ, విద్యార్థుల తల్లిదండ్రులు పొనకంటి రమేష్, పొనకంటి సువర్ణ, భూంబత్తుల రాకేష్, కొంగ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

### హెచ్ఎమ్,టీచర్ సంపత్ రెడ్డి, సతీష్




**ప్రజాపక్షం/నడికూడ:** ప్రాథమిక ఉన్నత పాఠశాల పులిగిల్లలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహణ మాఘ మాస శుక్ల పక్ష పంచమి సందర్భంగా వసంత పంచమి వేడుకలను నడికూడ మండలం పులిగిల్ల గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.విద్యకు అధిదేవత అయిన సరస్వతి దేవిని భక్తిశ్రద్ధలతో పూజించారు.ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ వసంత పంచమి జ్ఞానం,విద్య,కళలకు ప్రతీకగా నిలిచిన పండుగ అని పేర్కొన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో ముందుకు సాగి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత,జ్ఞానపిపాస పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, కవిత ,ప్రదీప్,రాజేష్ రమేష్, నిరోషా అంగన్వాడి టీచర్ రాజేశ్వరి పాల్గొని విద్యార్థులకు వసంత పంచమి ప్రాముఖ్యతను వివరించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

### లబ్ధిదారులకు 74,500 విలువైన చెక్కులు అందజేత



**ప్రజాపక్షం /ఎల్కతుర్తి :**ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి గౌతమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి తిరుపతిరావుకు 60,000, పంచనేని ప్రశాంత్ రావుకు 14,500 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. పేదలు, అవసరాల్లో ఉన్నవారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా మారుతోందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిష్టారావు, రత్నాకర్ రావు, ముక్క ఐలయ్య, రామారావు, అంబాల రంజాన్, రఘునాథం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రౌడీ షీటర్‌ను కమిషనరేట్ పరిధి నుండి బహిష్కరించిన సిపి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** శాంతి భద్రతల పరిరక్షణ పరిరక్షణలో మీల్స్ కాలనీకి చెందిన రౌడీషీటర్ వంచనగిరి సురేష్ అలియాస్ కోతి సురేష్ ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుండి బహిష్కరణ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజాశాంతి, భద్రతలకు భంగం కలిగిస్తున్న రౌడీషీటర్ వంచనగిరి సురేష్ అలియాస్ కోతి సురేష్ (వయస్సు 31 సంవత్సరాలు) పై హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం, 1348 ఫస్లీ (వరంగల్ మెట్రోపాలిటన్ ఏరియా పోలీస్ చట్టం, 2015) లోని సెక్షన్ 26(1) ప్రకారం ఆరు నెలలు బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. ఈ ఉత్తర్వుల జారీ అనంతరం మిల్స్ కాలని ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్. ఐ మిథున్ నిందితుడు కోతి సురేష్ ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దులో సీపీ జారీచేసిన ఉత్తర్వులను అందజేశారు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌కు చెందిన వంచనగిరి సురేష్ రౌడీషీటర్‌గా గుర్తించబడిన వ్యక్తి కాగా, అతనిపై గతంలో పలు తీవ్రమైన నేర కేసులు నమోదై ఉన్నాయి. ఆయా కేసులు ప్రజలలో భయాందోళనలను సృష్టిస్తూ, శాంతియుత జీవన విధానానికి ఆటంకం కలిగించినట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఇతని అక్రమ కార్యకలాపాల కారణంగా ప్రజలు ఫిర్యాదులు చేయడానికి కూడా భయపడుతున్న పరిస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో, అతనికి కారణాలు చూపించాలని నోటీసు జారీ చేయగా, సంబంధిత అధికారుల ఎదుట హాజరుకాలేదు. ఎలాంటి వ్రాతపూర్వక వివరణ ఇవ్వకపోవడంతో, అతని వైఖరి ప్రజాశాంతికి ముప్పుగా మారిందని నిర్ధారణకు వచ్చారు.అందువల్ల, ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని, వంచనగిరి సురేష్‌ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి నుంచి ఆరు (6) నెలల కాలానికి వెంటనే బయటకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేయబడ్డాయి. కోర్టు హాజరు కోసం మాత్రమే ముందస్తు అనుమతితో కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించేందుకు అనుమతి ఇవ్వబడుతుంది.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు భయభ్రాంతులకు లోనుకాకుండా నేరాలపై సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అప్పలరావుపేటలో పశువైద్య శిబిరం

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలం అప్పలరావుపేట గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, మేలుజాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఉడుగుల అశోక్ శిబిరాన్ని ప్రారంభించి రైతులు పశువైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండల పశువైద్య అధికారి డాక్టర్ మమత మాట్లాడుతూ ఆడ దూడలు మాత్రమే పుట్టేలా చేసే సెక్స్ సార్టెడ్ సీమన్ అందుబాటులో ఉందని, పాడి రైతులు వినియోగించుకోవాలని సూచించారు. శిబిరంలో 70 పశువులకు పరీక్షలు నిర్వహించి 26 ఎదకురాని పశువులు, 22 దూడలకు నట్టల నివారణ మందులు, క్యాల్షియం లవణ మిశ్రమం అందించారు. 5 గర్భకోశ వ్యాధులకు, 9 పశువులకు సాధారణ చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ కరిమిళ్ల రఘువీర్, గోపాలమిత్రులు బిక్షపతి, సమ్మయ్య, పశుమిత్రులు బి చిన్ని, కె శారదా, పాడి రైతులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ విగ్రహ పునః ప్రతిష్టాపన



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని సుభాష్‌కాలనీలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో బాగంగా పక్కకు పెట్టిన విషయాన్ని గమనించిన వేలేరు సర్పంచ్ బిల్ల యాదగిరి పునఃనిర్మాణానికి ఇటీవలే ప్రతిష్టాపనకుశంకుస్థాపన చేసిన విషయం విధితమే ఐనప్పటికీ శుక్రవారం వరకు పనులు పూర్తికాగా మళ్లీసుభాష్‌చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని విగ్రహాన్ని పునఃప్రారంభం చేయడం నాఅదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ బిల్ల యాదగిరి,ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్,మాజీసర్పంచ్ కాయిత మాధవరెడ్డి,గ్రామపంచాయితీకార్యదర్శి రవికుమార్, వార్డుసభ్యులు రణధీర్‌రెడ్డి,సునీల్, పర్వీన్, చైతన్య,( పశాంత్,జావీద్,లక్ష్మీ నారాయణ,కృపాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

**వెంకటేశ్వర వాటర్ ప్లాంట్ ప్రారంభం**

వేలేరు మండలకేంద్రంలోని వెంకటేశ్వర వాటర్ ప్లాంట్‌ను అధినేత సూత్రపు సంపత్ నివసంలో శుక్రవారం సర్పంచ్ బిల్ల యాదగిరి,మాజీసర్పంచ్ విజయపురి మల్లికార్జున్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి సంపత్,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇట్టబోయిన భూపతిరాజు తదితరులు ప్రారంభించారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

### తహసీల్దార్ కోమి.




**ప్రజాపక్షం / వేలేరు :** భారతరాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతిపౌరుడు ఓటు జాబితాలో తమపేరును నమోదు చేసుకొని ఓటుహక్కును వినియోగించుకోవాలని హనుమకొండ జిల్లా వేలేరు మండలతహశీల్దార్ హెచ్ కోమి మండలప్రజలకు పిలుపునిచ్చారు.ఈనెల 25న16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వేలేరు మండలతహశీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి దేశపౌరులుగా మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో,దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను,స్వేచ్ఛాయుత,నిష్పక్షపాత,ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడుతామని ,కులం,మతం,వర్గం,భాషాపరమైన ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతిఎన్నికల్లో నిర్భయంగా ఓటువేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా తహశీల్దార్ కోమి మాట్లాడుతూ ఓటుహక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు ఆయాఎన్నికలలో అర్హులైన ఓటర్లు ఓటుహక్కును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ప్రతిఏటా జనవరి 25 న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతోందని తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ వితలేశ్వర్,ఆర్ఐలు సురేందర్,క్రుపావతి,ఎఎస్ఓ స్రవంతి,సిబ్బంది రవిందర్,ఉపేందర్,సారంగపాణి,కిరణ్‌ప్రసాద్,సుజాత పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల దిశగా మెగా పేరెంట్స్ మీటింగ్

**ప్రజాపక్షం/జనగామటౌన్ :** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు పట్టణంలోని ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, డిజిటల్ తరగతి గదులు, సైన్స్ ల్యాబ్స్ తదితర సౌకర్యాలను వినియోగించుకుని రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రటరీ శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ లెక్చరర్ వేముల శేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పస్కుల శ్రీనివాస్, రవి, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** జఫర్‌గడ్ మోడల్ స్కూల్‌లో 2026–2027 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీకాంత్ తెలిపారు.ఆరవ తరగతిలో 100 సీట్లకు, అలాగే 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు.ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19న నిర్వహించనున్నట్లు తెలిపారు.హాల్ టికెట్స్ ఏప్రిల్ 9 నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.వివరాలకోసం tgms.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నా రు. జఫర్‌గడ్‌లో పాటు చుట్టుపక్కల మండలాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** మండల కేంద్రంలో, శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్, రాష్ట్ర ఐటీ శాఖ, విద్యాశాఖ మంత్రివర్యులు, నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వృకోదర్ రెడ్డి, మాజీ ఎంపిపి, నీలం స్వామి, మండల ఉపాధ్యక్షులు, మోత్కుపల్లి ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి బర్ల గిరిబాబు, జిల్లా కమిటీ సభ్యులు, కోడి తాల శేఖర్ కుమార్, పెరబోయిన కుమార్, మండల కమిటీ సభ్యులు, పేర బోయిన మధు, గట్ట గల్ల విష్ణు, సోషల్ మీడియా ప్రతినిధి, కందుల అక్షిత్, లింగాల అనిల్, ఎడ్ల జంపి, శేఖర్ రెడ్డి, ఎడ్ల వెంకటేష్, పాల్గొన్నారు.

# మహిళల హక్కులకు ఉద్యమించాలి

ఐద్వా అఖిలభారత మహాసభలను
జయప్రదం చేయాలి
అధ్యక్షురాలు యశోద



**ప్రజాపక్షం/వాజేడు :** మహిళలు హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కుర్స నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండల అధ్యక్షురాలు యశోద మహిళా సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాసభల జయప్రదం కోరుతూ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 25 నుండి 28 వరకు అఖిలభారత 14వ మహాసభలు హైదరాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సభకు దేశం నలు మూలల నుండి మహిళా ప్రతినిధులు హాజరై మహిళా సమస్యలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. మహిళల హక్కులే మానవ హక్కులని మహిళలపై పెరుగుతున్న హింసను ప్రతిఘటించడం కోసం మహిళలు సన్నద్ధం కావాలని అందుకోసం సంఘటిత పోరాటాలే శరణ్యమని అన్నారు. ప్రజాస్వామ్యం సమానత్వం, స్త్రీ విముక్తి అనే నినాదంతో తమ సంఘం పోరాడుతుందని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు, విద్య, బాల్యవివాహాల నిషేధం, ఆస్తి హక్కు చట్టం, ఈ వరకట్న వేధింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థలలో 50 శాతం రిజర్వేషన్లు తదితర సమస్యలపై తమ సంఘం పోరాటం చేసి సాధించుకున్నదని అన్నారు. సమాజం ముందుకు పోతుంటే మరోవైపు మహిళలపై పెరుగుతున్న హింస, అభద్రత, నిరుద్యోగం, తగ్గుతున్న స్త్రీ పురుష నిష్పత్తి, విద్య, వైద్యం ప్రజలందరికీ అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా నాయకులు నాగమణి, సోనియా, హైమ, లలిత, దివ్య పాల్గొన్నారు.

# నిధులు లేక పనులు ఆపడం.. ప్రభుత్వ అసమర్థతే



**ప్రజాపక్షం /సంగెం :** కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో అత్యంత కీలకమైన వరద కాలువల (స్టామ్ వాటర్ డ్రైన్) పనులను అర్ధాంతరంగా నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు, నిర్లక్ష్యానికి నిదర్శనమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన టెక్స్‌టైల్ పార్కును సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. పరిశ్రమల శాఖ ద్వారా జీవో నం.167 కింద రూ.160.92 కోట్లతో పరిపాలనా అనుమతులు మంజూరు చేసి, టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించారని ఆయన గుర్తుచేశారు. గత రెండు వర్షాకాలాల్లో పార్కు మొత్తం మునిగిపోవడంతో ఈ ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యం సంతరించుకుందని, అయితే టిజిఐఐసిద్వారా ఇప్పుడు పనులు నిలిపివేయడం దారుణమన్నారు. కేవలం హెడ్ ఆఫ్ అకౌంట్ వివరాలు లేవనే సాకుతో పనులు ఆపడం ప్రభుత్వ చేతకానితనమని విమర్శించారు. పనులు ఆగిపోతే వర్షాకాలంలో పరిశ్రమలు మునిగిపోయే ప్రమాదం ఉందని, కొత్త పరిశ్రమలు రావడానికి భయపడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయాలని, లేనిపక్షంలో పరిశ్రమల భవిష్యత్తుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**యంగ్‌వన్ కంపెనీ సందర్శన..**

అనంతరం పార్కులోని యంగ్‌వన్ కంపెనీని చల్లా ధర్మారెడ్డి సందర్శించారు. యాజమాన్యంతో మాట్లాడి పరిశ్రమలో ఉత్పత్తి ప్రక్రియ, కార్మికుల సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పార్కు కోసం భూములిచ్చిన నిర్వాసితులకు, స్థానికులకు ఉద్యోగాల్లో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంగెం, గీసుగొండ మండలాల బిఆర్ఎస్ నాయకులు, యువజన విభాగం నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణం నందు ఆలయ సేవ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆదేశాల మేరకు ఆలయ కమిటీ అధ్యక్షులు సైఫా సురేష్, కోశాధికారి దొడ్డ రవీందర్ సరస్వతి మాతకు మాఘ మాస తొలి శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సరస్వతి మాత విగ్రహానికి ఆలయ అర్చకులు శివ అంకిత్ పూజ నిర్వహణలో పాలు, పెరుగు, తేనె, నెయ్యి పలు రకాల పండ్లు పంచామృతంచే అభిషేక పూజలు నిర్వహించారు. భక్తులు తీసుకువచ్చిన నూతన వస్త్రాలు, రాత పుస్తకాలు, కలములు విద్యార్థులు అలంకరించగా చదువుల తల్లి సరస్వతికి ఘనంగా పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. పిల్లలకు తొలుత అక్షర విద్యాభ్యాసం ప్రారంభ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతల నిరంజన్, మల్యాల రాజు, దొడ్డ మనోహర్, రమేష్, సర్వేశం, ఆలయ కమిటీ బృందం, మేనేజర్ దేశి రాము పలు గ్రామాల భక్తులు పాఠశాలల, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా కల్యాణలక్ష్మి

**ప్రజాపక్షం/నెక్కొండ :** పేద, బడుగు, బలహీన వర్గాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం కాకుండా చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరప్రదాయినిగా నిలుస్తున్నాయని నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని సిటిజన్ క్లబ్‌లో 7 మండలాలకు చెందిన 305 మంది లబ్ధిదారులకు రూ.3.05కోట్ల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి జాప్యం లేదని, అర్హులైన ప్రతి కుటుంబానికి నేరుగా లబ్ది చేకూరుస్తున్నామని ఎంఎల్‌ఏ తెలిపారు. ప్రత్యేకంగా పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థికసాయం అందించడం ద్వారా కుటుంబాలపై ఉన్న భారం తగ్గుతుందని, దళారులను నమ్మకుండా ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. కల్యాణలక్ష్మి పథకం ప్రజల మన్ననలు పొందుతోందన్నారు.

# మేడారం మెస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్‌పి



**ప్రజాపక్షం/ములుగు :** మేడారంలో గత 15 రోజులుగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నటువంటి అధికారులు, సిబ్బందిని ములుగు జిల్లా ఎస్‌పి సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపిఎస్ శుక్రవారం అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ బందోబస్తు కోసం వచ్చేటువంటి పోలీసులకు మంచి వసతి, భోజనం సదుపాయాలు కల్పించడం మన బాధ్యత అని అన్నారు. అలా చేయగలిగినప్పుడే అధికారులు, సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహిస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత 15 రోజులుగా మేడారం జాతర బందోబస్తు విధుల కోసం వచ్చినటువంటి అధికారులు, సిబ్బందికి మంచి భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినటువంటి అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఎఎస్‌పి మనన్ బట్, ఐపిఎస్, ములుగు డిఎస్‌పి రవీందర్, పస్రా సిఐ దయాకర్, మేడారం ఎస్‌హెచ్‌ఒ కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వసంత పంచమి వేడుకలు



**ప్రజాపక్షం/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని అనుబంధ మహా సరస్వతి ఆలయంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో సరస్వతి దేవికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం చదువుల తల్లి సరస్వతి అమ్మ వారి సన్నిధిలో భక్తులు తమ చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో చిన్నారులకు పలక, బలపాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ మహేష్, భక్తులు, స్థానికులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మిదేవర గుడినిర్మాణ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :** బుట్టాయగూడెం గ్రామపంచాయతీ పరిధి ఎస్టీ కాలనిలో మంత్రి సీతక్క చొరవతో లక్ష్మీదేవర గుడినిర్మాణానికి 5.లక్షల రూపాయలు మంజూరు కాగ ఇట్టి లక్ష్మీదేవర గుడి నిర్మాణ కార్యక్రమానికి కన్నాయిగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి అప్సర్ పాషా, కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్, స్థానిక సర్పంచ్ జాడి రాంబాబు, ముఖ్యఅతిథిగా పాల్గొని ముగ్గు పోసి టెంకాయ కొట్టి శుక్రవారం పనులు ప్రారంభించారు. లక్ష్మీదేవర గుడి పూజారులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/వాజేడు :** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చిన్న గొల్లగూడెం గ్రామానికి చెందిన తాడూరి రంజిత, కృష్ణాపురం గ్రామానికి చెందిన మడే బతుకమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో వైద్యం పొందుతూ ఆర్థికంగా నష్టపోయారు. తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో మడే బతుకమ్మకు 23 వేల రూపాయలు, తాడూరి రంజితకు 14000 రూపాయల చెక్కులు మంజూరు అయ్యాయి. ఆ చెక్కులను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంతి చేతులమీదుగా బాధితులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనారోగ్య పాలై ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని ఆర్థికంగా నష్టపోయిన వారు ఉంటే ఆసుపత్రి బిల్లులు అన్ని తీసుకొని సిఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి బాధితుడికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె ఖాజావలి, రాణి మేకల రాంబాబు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి వార్షిక పరీక్షలలో 100 ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాపక్షం/కొల్చారం:పదవ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాధికారి విజయ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం నాడుజిల్లా విద్యాధికారి విజయ కేజీబీవీ కొల్చారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని ఒకరు పాఠశాలకు హాజరు కాకపోవడం గమనించి, ఆమె గైర్హాజరు కారణాలను తెలుసుకున్నారు. అనంతరం పాపన్నపేట మండలం కొడపాక గ్రామం, లో ఉన్న ఆ విద్యార్థిని ఇంటికి వెళ్లి, విద్యార్థిని తల్లిదండ్రులతో మాట్లాడారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున హాస్టల్ కి త్వరగా పంపించి పరీక్షలకు సన్నద్ధం కావలసిందిగా తెలియజేసి విద్యార్థినిని తిరిగి కేజీబీవీ కొల్చారం హాస్టల్ పాఠశాలకు తీసుకురావడం జరిగింది. జిల్లా విద్యాధికారి వెంట ఏఎస్ఓ నవీన్ కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఉర్సు ఉత్సవాలకు హాజరైన ఆరోగ్యశాఖ మంత్రి

ప్రజాపక్షం/టేక్మాల్:టేక్మాల్ మండల కేంద్రంలోని హజరత్ షాహెద్ అల్లా దర్గా ఉర్సు ఉత్సవాలకు శుక్రవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి సయ్యద్ షా అహ్మద్ నూరుల్లా హుసేని హుసేని ఖాద్రి మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సుధాకర్, నాయకులు నిమ్మ రమేష్, మజాహర్, పాపయ్య, మల్లారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## మెరీడియన్‌లో సామూహిక అక్షరాభ్యాసం...

ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్: వసంత పంచమి విద్యార్థుల జీవితాల్లో జ్ఞానం,సృజనాత్మకత పెంపొందించాలని మెరీడియన్ పాఠశాల డైరెక్టర్లు దేవేందర్‌రెడ్డి, రాజావెంకటరెడ్డిలు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని మెరీడియన్ పాఠశాలల్లో శుక్రవారం వసంత పంచమిని పురస్కరించుకొని సరస్వతి దేవికి పూజలు,హోమం నిర్వహించారు. విద్యార్థులు సరస్వతి దేవి శ్లోకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమాలు ప్రదర్శించారు. వసంత పంచమిని పురస్కరించుకొని పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. విద్యార్థులకు స్లేట్స్, నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ రాజేందర్‌రెడ్డి, సౌజన్య, మహేందర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు..

ప్రజాపక్షం/బెజ్జంకి:మండల పరిధిలోని దాచారం గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను శుక్రవారం సర్పంచ్ బైర మానస రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని సాధించాలి




ప్రజాపక్షం/ సంగారెడ్డి:ప్రభుత్వ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. చదువుతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని అలవర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. సంగారెడ్డి పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశ్యంతో రూ. 22 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, టీజీఐఐసి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అదే విధంగా రూ. 24 లక్షలతో నిర్మించనున్న డైనింగ్ హాల్‌కు శంకుస్థాపన చేశారు. పాఠశాల భవనానికి రూ. 14.5 లక్షల వ్యయంతో ప్రత్యేక మరమ్మతులు చేసినట్లు ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య మెరుగైన మౌలిక వసతులతో పాటు క్రమశిక్షణ ,ఆత్మవిశ్వాసం, ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చున్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరి కుటుంబానికి ,సమాజానికి గర్వకారణంగా నిలవాలని సూచించారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చాల మంది విద్యార్థులకు సబ్జెక్టులపై అవగాహన ఉన్నప్పటికి ఆత్మవిశ్వాసంతో వ్యక్తపరచలేకపోతున్నారని పేర్కొన్నారు. కాన్ఫిడెన్స్‌తో చదవడం, ఎంతో అవసరమన్నారు. విద్యతో పాటు సామాజిక నైతిక విలువలను కూడా విద్యార్థులకు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదే విధంగా విద్యార్థు వ్యక్తిత్వ వికాసానికి ఉపాధ్యాయులు నిరంతరం చేయూత నివ్వాలని సూచించారు. అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని మూడు నెలల్లోపు పూర్తి చేసినట్లు అలాగే డైనింగ్ హాల్ నిర్మాణాన్ని ఒకటి ,రెండు నెలల లోపు పూర్తి చేసి అందించాలని పంచాయతీ రాజ్ డీఈ దీపిక్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి ఏది అడిగిన కాదనకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..

### ఎమ్మెల్యే రోహిత్‌రావు



ప్రజాపక్షం/రామాయంపేట:మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. రామాయంపేట పట్టణంలోని రైతు వేదికలో శుక్రవారం కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై 40 మంది లబ్ధిదారులకు 40లక్షల 4వేల 6వందల 40 రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం అందిస్తున్న సాయం నిరుపేదలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. పేద మధ్య తరగతి కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని, మహిళల ఆత్మగౌరవాన్ని పెంచేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు అభివృద్ధి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్య, వైద్య సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశలవారిగా అమలు చేస్తామన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా బివిఎల్‌వోలకు ప్లాస్టిక్ రహిత వాటర్‌బాటిళ్లను అందజేశారు. అంతకు ముందు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో కలిసి ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ రజనికుమారి, డిప్యూటి తహశీల్దార్ నవీన్, ఆర్ఐలు గౌస్, గోపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌదరి సుప్రభాత్‌రావు, గజవాడ నాగరాజు, దేమె యాదగిరి, చింతల స్వామి, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, సర్పంచులు మానెగల్ల రామకిష్టయ్య, కిచ్చయ్యగారి వెంకటరామిరెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, మద్దూరి సునీల్, తార్యానాయక్, నాయకులు మల్లన్నగారి నాగులు, కొత్త రాజేందర్‌గుప్తా, సంజీవరెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్ల ప్రతిజ్ఞ

ప్రజాపక్షం/ సంగారెడి: జాతీయ ఓటర్ల దినోత్సవం 2026 సందర్భంగా చైతన్య వంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు అప్రమత్తత పరిశీలన నిజాయితీగల ఓటరు అనే నినాదంతో శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావాలని స్వేచ్ఛా యు తంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ జిల్లా అధికారులు కలెక్టరేట్ ఉద్యోగులు ,సిబ్బందితో కలెక్టర్ పి ప్రావీణ్య ప్రతిజ్ఞచేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కు కలిగి ఉండాలని ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని ప్రజల చురకైన భాగస్వామ్యంతోనే బలమైన సాధ్యమవుతుందని పేర్కొన్నారుమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.

## అభివృద్ధికి నిధులు మంజూరుపై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

ప్రజాపక్షం/శివ్వంపేట:మండలంలో పలు గ్రామాలలోని ప్రాథమి పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మల్టీ టాయిలెట్స్ నిర్మాణాల కోసం ప్రభుత్వం నుంచి నిదులు మంజూరు కావడం హర్షనీయమని, నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికి మండల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని కొంతాన్‌పల్లి ప్రాథమి పాఠశాలకు రూ. 2లక్షలు, జడ్పీ పాఠశాలకు రూ. 4లక్షలు, దొంతి ప్రాథమి పాఠశాలకు రూ. 2లక్షలు, జడ్పీ పాఠశాలకు రూ. 4లక్షలు, ఉసిరికపల్లి పాఠశాలకు రూ. 2లక్షలు, రత్నాపూర్ ప్రాథమిక పాఠశాలకు రూ. 4లక్షలు, జడ్పీ పాఠశాలకు రూ. 4లక్షలు, పిల్లుట్ల జడ్పీ పాఠశాలకు రూ. 4లక్షలు, శివ్వంపేట ప్రాథమిక పాఠశాలకు రూ. 4లక్షలు, పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలకు రూ. 4లక్షలు, బొజ్యాతండా ప్రైమరి స్కూల్‌కు రూ. 2లక్షలు, మల్యాతండా పాఠశాలకు రూ. 2లక్షలు, గంగాయిపల్లి పాఠశాలకు రూ. 2లక్షలు, బిజిలీపూర్ పాఠశాలకు రూ. 4లక్షలు,గోమారం బీసీ కాలనీకి రూ. 4లక్షలు, ఎస్సీ కాలనీ పాఠశాలకు రూ. 2లక్షలు, పెద్దగొట్టిముక్ల జడ్పీ పాఠశాలకు రూ. 2లక్షలు, శివ్వాయిగూడెం పాఠశాలకు రూ. 2లక్షలు మంజూరు అయినట్టు రమణాగౌడ్ తెలిపారు.

## విద్యార్థులు ఇష్టంగా చదవాలి

ప్రజాపక్షం/అల్లాదుర్గం:విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి ఫలితాలు వస్తాయని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొటూరం అన్నారు. అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డ్ ఆదేశాల మేరకు శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షలు లో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని, చదువులు ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతిరోజు పిల్లలను ఉదయమే నిద్రలేపి చదువుకునేలా ప్రోత్సహించాలని కోరారు. వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో, ఉన్నత స్థాయిలో స్థిరపడిన కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులను కళాశాల తరుపున ఘనంగా సన్మానించారు. వారు ఎదిగిన సక్సెస్ విషయాలను కళాశాల విద్యార్థులకు వారి మాటలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్టూడెంట్స్ కౌన్సిలర్ నర్సింహారెడ్డి, శ్యామ్ రావు, రవీందర్, శివకుమార్, రవి కుమార్, దత్తు, శంకర్, ప్రవీణ్, వివిధ హోదాలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కే.బ్రహ్మం, రాయపల్లి వీరప్ప, బాలరాజ్, అనిత, పవిత్ర, గణేష్, పాండు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర ఆలయ హుండి ఆదాయం రూ.22.44276

ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రముఖ వైష్ణవ ఆలయమైన వెంకటేశ్వరాలయంలో శుక్రవారం దేవదాయ ధర్మదాయ శాఖాధికారుల సమక్షంలో హుండి లెక్కించారు. స్థానిక వెంకటేశ్వరాలయంలో దేవదాయశాఖ ఇన్స్‌పెక్టర్ విజయలక్ష్మి, ఇఓ మారుతి, ఆలయ వంశపార్య చైర్మన్ అమరేష విష్ణు సమక్షంలో లెక్కించారు. ఆలయం పరిధిలోని ఆరు నెలల హుండి లెక్కించగా రూ. 22.44.276 రూపాయల ఆదాయం వచ్చింది. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రమాదేవి.పూజల బాలకృష్ణ, బాలరాజు, శ్రీమతి. వికాస తరంగణి సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌ను సందర్శించిన శ్రీలంక ప్రతినిధుల బృందం



ప్రజాపక్షం/ సంగారెడ్డి:రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ,స్థానిక పరిపాలన విదానాలపై అధ్యయనం చేసేందుకు శ్రీలంకలోని సిలోన్ వర్కర్ కాంగ్రెస్ కు చెందిన సభ్యులు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించారు. భారత ప్రభుత్వ పంచాయతీరాజ్ ,గ్రామాణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న 10 రోజుల అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శ్రీలంక ప్రతినిధుల బృందాన్ని మర్యాదపూర్వకంగా ఆహ్వానిచారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సుశారా ఎలియా ,డిప్యూటీ మేయర్ తో పాటు శ్రీలంకా కు చెందిన 20 మంది ఎన్నికైన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్థానిక పరిపాలనలో సంస్థాగత సామర్థ్యాల బలోపేతం ,ఉత్తమ పాలన విదానాలపై అవగాహన కల్పించడం అలాగే భారత్. శ్రీలంక దేశాల మధ్య పరస్పర అనుభవాల మార్పిడి ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వహకులు తెలిపారు. అధ్యయన కార్యక్రమంలో బాగంగా అంతకు ముందు శ్రీలంక ప్రతినిధులు సంగారెడ్డి జిల్లాలోని ఫలపరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఆధునిక వ్యవసాయ పరిశోధనలు ,సాగుపద్దతులు,రైతుల ఆదాయపు పెంపు కోసం చేపడుతున్న చర్యలపై ఫలపరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. అనంతరం వీరు జిల్లా కలెక్టర్ తో సమావేశమై మాట్లాడుతూ స్థానిక పరిపాలన వ్యవస్థ ప్రజల జీవితాల్లో నేరుగా మార్పు తీసుకువచ్చే శక్తివంతమైన సాధనమని అన్నారు. మహిళా సాదికారత ,వ్యవసాయాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ అంశాలను సమన్వయంగా అమలు చేసినప్పుడే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధి ,పంచాయతీరాజ్ వ్యవస్థ లో వికేంద్రీకృత ప్రణాళికల అమలు, సామాజిక సేవల సమర్థవంతమైన పంపిణీలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు రెండు దేశాల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించి మంచి పాలనకు దోహదపడతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీలంక ప్రతినిధుల బృందంతో పాటు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్

**ప్రజాపక్షం/సిద్దిపేట:** వసంత పంచమి వేడుకల సంధర్భంగా సిద్దిపేట జిల్లా చిన్నకోదూర్ మండలంలోని అనంతసాగర్‌లో వెలసిన ప్రసిద్ధ సరస్వతీ పుణ్య క్షేత్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ కె.హైమావతి సందర్శించి అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గృహజ్యోతి దక్కని వందల కుటుంబాలు

**ప్రజాఫక్షం/కొండాపూర్:** కొండాపూర్ మండలం గంగారం గ్రామంలో గృహజ్యోతి పథకం అమలులో తీవ్ర అసమానతలు చోటు చేసుకున్నాయి. గ్రామంలో మొత్తం 486 కుటుంబాలు ఉండగా వాటిలో కేవలం 194 కుటుంబాలకే గృహజ్యోతి లబ్ది అందినట్లు సమాచారం మిగిలిన 292 కుటుంబాలు ఇప్పటికి పథకం వెలుపలే ఉండిపోవడం పట్ల గ్రామస్థుల్లో అందోళన వ్యక్తమవతుంది. అర్హులైన కుటుంబాలకు పక్కన పెట్టి కొందరికే లబ్ది చేకూర్చడం జరిగిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో సంబందిత అధికారులు స్పందిచి అర్హులైన ప్రతి కుటుంబానికి గృహజ్యోతి పథకం లబ్ది అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కొండాపూర్ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన డిటిడిఒ

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మండల కేంద్రం లోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను శుక్రవారం రోజున డిటిడిఓ నీలిమ సందర్శించారు. సందర్శనలో భాగంగా పాఠశాల యొక్క రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓ జయరాజ్, ఉపాధ్యాయులు దుర్గయ్య, రాజేశ్వరి, మంజుల, సత్య గౌడ్, గేమ్సింగ్ పిఈటి పొనీల్ కుమార్, ఏఎన్‌ఎం వెన్నెల పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం సర్పంచ్

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రంలోని మక్త వెంకటాపురం గ్రామంలో స్థానిక సర్పంచ్ సంగమేశ్వర్ అద్వర్యంలో రోడ్డు విస్తరణ చేయడానికి గ్రామ ప్రజలు సహకారంతోనే అభివృద్ధికి చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి శంకుస్తాపన

**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల పరిధిలోని దాచారం గ్రామంలో వ్యవసాయదారుల సౌకర్యార్థం ఉపాధి హమీ పథకం ద్వారా శుక్రవారం నూ తన రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ బైర మానస రాజేందర్ భూమి పూజ చేసి ప్రాంభించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తుల సౌకర్యం కోసం రహాదారి ఉపయోగపడుతుందని రోడ్డు నిర్మాణ పనులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీటి బాల్ నర్సు, పంచాయితీ కార్యదర్శి సురేష్,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామల నిర్మాణమే లక్ష్యంగా సర్పంచ్‌లు పని చేయాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్:** జిల్లాలో ఆదర్శ గ్రామాలుగా గ్రామ పంచాయతీలను తీర్చిదిద్దే బాధ్యత సర్పంచ్ లదేనని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం డిగ్రీ కళాశాల ఆవరణలో సర్పంచులు మొదటి విడత శిక్షణ ముగింపు కార్యక్రమంలో డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, సంబంధిత సర్పంచులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి లో సర్పంచ్ ల పాత్ర చాల ముఖ్య మని, గ్రామాలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలన్నారు.పంచాయతీ పాలన విధులు, అభివృద్ధి కి సంబందించిన శిక్షణ కార్యక్రమములో అనేక అంశాలపై అవగాహన పెంపొందించామని తద్వారా గ్రామాల అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. సర్పంచ్ లు బాగా పని చేస్తేనే వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందన్నారు. పంచాయతీ రాజ్ చట్టం లో సర్పంచ్ లకు పొందు పరిచిన అధికారాలు, విధులు తదితర అంశాల ను శిక్షణ లో ఉన్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పాఠశాలల నిర్మాణం పనులు, సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామం లో అమలు పరచాలని అన్నారు. గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ, త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడడం లాంటి ప్రధాన అంశాల్లో సర్పంచ్ లు చురుకుగా పని చేయాలిసిన అవసరం ఉందన్నారు. ప్రతీ గ్రామం శుభ్రంగా ఉంచాలన్నారు. పంచాయతీ రాజ్ చట్టం లోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు, ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణం తధ్యమని తెలిపారు. శిక్షణ పొందిన నూతన సర్పంచులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పి ఓలు సాయిబాబా, మెదక్ సురేష్ బాబు, శివ్వంపేట ఎంపీఓ తిరుపతిరెడ్డి, నర్సాపూర్ ఎంపీఓ మహమ్మద్ మోజం హుస్సేన్ లు, నూతన సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ మున్సిపల్‌పై గులాబి జెండ ఏగురవేస్తాం

**ప్రజాపక్షం / హుస్నాబాద్:** త్వరలో హుస్నాబాద్‌లో జరగబోవు మున్సిపల్ ఎన్నిలకల్లో మరో మారు గులాభి జెండ ఎగురవేస్తామని మాజీ ఎమ్మెల్యే ఓడితెల సతీష్‌బాబు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం అయన పట్టణంలో కాంగ్రేస్ పార్టీ ఇచ్చినహామీ బాకి పథకాల అమలు చేయాలని డిమాండ్ చేస్తు ఇంటింట కార్డులను పంపిని చేస్తు మరో మారు బిఅర్ ఎస్ పార్టీ గెలిపించాలని అయన పట్టణ ప్రజలను కోరారు. ప్రజల నుండి వస్తున్న వ్యతిరేఖతకు భయపడి బిఅర్ ఎస్ పార్టీ నేతలపై అక్రమ కేసులు పెడుతూ బదనాం చేస్తున్నారని అరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్వార్థపూరిత రాజకీయాల కొసం హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలుపుతామని ఎన్నికల ముందు చెప్పడం ఏమీటని ప్రశ్నించారు. పట్టణ ప్రజలు ఎన్నికల హామిలపై నిధీయాలని ప్రజలకు సూచించారు. పట్టణంలో జరిగిన అనేక అభివృద్ధి పనులు బి అర్ ఎస్ ప్రభుత్వం చేసిందని అన్నారు.పట్టణంలో అభివృద్ధి పేరిట వేసిన శంకుస్తాపన శిలఫలకాలు వెక్కిరిస్తున్నయని అన్నారు. నేడు కాంగ్రేస్ పార్టీని ప్రజలు నమ్మె రోజులు దూరమౌతున్నయని నేటికి రైతు బంధు లేక రైతులు ఎంతో కష్ట పడుతున్నారని అన్నారు. ప్రజల పై ప్రభుత్వపై చిత్తశుద్ది ఉంటే వెంటనే బాకి ఉన్న హామీలను, రైతు బంధును, తులం బంగారం యువతిలకు 2500 వందలలు, 4వేల ఫించను వెంటనే అములు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఅర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గోన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**ప్రజాపక్షం/నర్సాపూర్:**విష్ణు ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు సరస్వతీ మాత జన్మదినాన్ని పురస్కరించుకొని వసంత పంచమి వేడుకలను నిర్వహించడం జరిగింది. వేద బ్రాహ్మణుల సమక్షంలో సర్వస్వతీ మాత పూజ కార్యక్రమం జరిగింది. అనంతరం పాఠశాలలో నూతన ప్రవేశం కోరే విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగజ్యోతి, ఉప ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ గార్లు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఏ.ఓ సురేష్ హాజరయ్యారు. ఉపాధ్యాయ బృందం కార్యక్రమం అనంతరం ఉ పాధ్యాయులకు, విద్యార్థులకు తీర్థ ప్రసాదాలను అం దించడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వహిఒచినందుకు యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

**గజ్వేల్:**తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శుక్రవారం శ్రీ వసంత పంచమి వైభవం నెలకొంది. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో శ్రీ పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యా శంకర భారతి స్వామి వారి చేతులమీదుగా ఉత్సవానికి అంకురార్పణ జరగగా, అనంతరం అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, అమ్మవారి పల్లకి సేవ, లక్ష పుష్పార్చన, చెప్పన్ బోగ్ నివేదన, శ్రీ విద్యా జ్యోతి దివ్యదర్శనం తదితర వైభవంగా జరిగాయి.





ఆధ్యాత్మిక వైభవం సంతరించుకోగా, 60 వేలకు మందికి పైగా భక్తులు శ్రీ విద్యాధరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సముదాయం భక్తులతో పోటెత్తగా, అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. ముఖ్యంగా అమ్మవారి సన్నిధిలో 6 వేలకు పైగా అక్షర స్వీకారాలు జరగగా, అమ్మవారు స్వర్ణ కిరీంటతో భక్తులకు దివ్యదర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆంక్షా రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త తదితరులు సోమవారిని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా, గజ్వేల్ ఏసిపి నర్సింలు, సీఐ రవిరాజు, ఎస్సై కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**సంగారెడ్డి:**జిల్లా కేంద్రంలోని సరస్వతి నగర్‌లో గల శ్రీవిద్యా సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బాగంగా సరస్వతి మాత అమ్మవారికి అభిషేకం ,ప్రత్యేక అలంకరణలు చేసి కుంకుమార్చనలు ,మంగళహారతుతో పూజ కార్యక్రమాలు చేయడం జరిగింది. ఆలయ అర్చకులు మీనా నాథ్ శర్మ ఆద్వర్యంలో సామూహిక అక్షర అభ్యాసాలు, నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీదర్ మహేంద్ర తాండ్ర రాజు విట్టల్, వినయ్, రవి, మహేష్, సుమన్, మారుతి , కోట సత్యం ప్రమోద్ ,హన్మంత్ ,మల్లేశం, బాబన్నా, శ్రీకాంత్ ,సుబాష్, ఇందిరా ,శ్రీనితి , లక్ష్మి , సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ డిపో బస్సులు సర్వీస్ రోడ్డు నుండి వెళ్లేలా చర్యలు తీసుకోండి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**అల్లాదుర్గం నేషనల్ హైవే నుండి కాకుండా హైదరాబాద్ డిపోకు చెందిన బస్సులు సర్వీస్ రోడ్ నుండి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు కే.బ్రహ్మం కోరారు. శుక్రవారం హైదరాబాద్ డిపో మేనేజర్ కు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం లో మాట్లాడుతూ సబ్ డివిజన్ కేంద్రమైన అల్లాదుర్గం నుండి వివిధ పనులు నిమిత్తం ప్రజలు, ఉద్యోగులు వెళుతుంటారని, పిట్లం బిచ్కుంద వెళ్లే హైదరాబాద్ 1, 2. డిపోకు చెందిన బస్సులు అల్లాదుర్గం సర్వీస్ రోడ్ నుంచి కాకుండా హైవేపై నుండి వెళ్తున్నాయని డీఎంకు ఫిర్యాదు చేశారు. ఐ బి చౌరస్తా నుండి వట్పల్లి, రేగోడు, తో పాటు అల్లాదుర్గం మండల వివిధ గ్రామాల ప్రజలు నిత్యం ఈ చౌరస్తా నుండి వెళ్తుంటారని హైదరాబాద్ డిపోకు చెందిన బస్సులు ఫ్లైఓవర్ పై నుండి వెళ్తున్నాయని దీంతో ప్రయాణికులు బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించవలసి వస్తుందని తెలిపారు. వివిధ డిపోలకు చెందిన బస్సులు సర్వేస్ రోడ్ నుండి నడుస్తున్నప్పటికీ, హైదరాబాద్ డిపో బస్సులు ఎక్కువగా ఉన్నాయని, వెంటనే తగిన చర్యలు తీసుకొని అల్లాదుర్గం తో పాటు, ఐబి చౌరస్తా సర్వేస్ రోడ్డు నుండి హైదరాబాద్ డిపోకు చెందిన బస్సులు నడపాలని డిపో మేనేజర్ కు కోరారు.

## బి.వి.రాజ్ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన జపాన్ సంస్కృతిక బృందం



**ప్రజాపక్షం/నర్సాపూర్:**నర్సాపూర్ సమీపంలోని బీవీ రాజు ఇంజనీరింగ్ కళాశాలను శుక్రవారం జపాన్ విదేశీ భాషల బృందం శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విష్ణు జపాన్ ఔట్రిచ్ సెఃటర్, న్యూఢిల్లీలోని జపాన్ ఫౌండేషన్ తో కలిసి కనెక్ట్ జపాన్ 2026 అనె పేరుతో జపాన్ దేశ భాష సంస్కృతి విద్యా, ఉద్యోగ అవకాశాలపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జపానీస్ భాష సలహాదారులు శ్రీమతి క్యోకో టకేమోటో హాజరై ప్రసంగించారు ఆన్లైన్ జపనీస్ భాష యొక్క ఆవశ్యకతను తెలియజేయడం ద్వారా ప్రపంచ కెరీర్ లను నిర్మించడంలో సాంస్కృతిక అవగాహన భాషా, విద్య ప్రాముఖ్యతను విద్యార్థులకు అధ్యాపకులకు తెలియపరిచారు. గౌరవ అతిథి శ్రీమతి ఇస్మిత్ కౌర్ మాట్లాడుతూ, జపాన్ కోర్స్ జపనీస్ భాష అభ్యాస వనరులపై సమాచారం జపాన్ లో అధ్యయనం కెరీర్ అవకాశాలపై నిపుణుల చర్చలు ఇంటరాక్టివ్ ఓరిగామి వర్క్ షాప్ విద్యార్థులకు ఆచరణాత్మక సాంస్కృతిక అనుభవాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంజయ్ దుబే, డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, డీన్ రాజు, మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తా..



**ప్రజాపక్షం/శివ్వంపేట:** మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల గ్రామాన్ని అబివృద్ధి దిశగా తీసుకెళ్తామని సర్పంచ్ మోకాళ్ల నవీన్ అన్నారు. గ్రామంలోని 5వ వార్డులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంచినీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని శుక్రవారం మంచినీటి బోరును వేయించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ గ్రామస్థుల అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు రానియ్యబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సులోచన ధర్మారెడ్డి, సేగూరి మహేష్‌గౌడ్, మాజీ డైరెక్టర్ అల్లాడి వీరేశం, ఉపసర్పంచ్ అల్లాడి ఆంజనేయులు, వాకిటి వీరారెడ్డి, లాలొల్ల నవీన్, బింగి కృష్ణ, బేరి సాయికుమార్, మోకాళ్ల హరీశ్, గుండ లక్ష్మ ణ్, చెత్రి మల్లమ్మ, మైత్రి వైష్ణవి, చాకలి లక్ష్మి , చేగూరి లత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/పాపన్నపేట:**భారత స్వతంత్ర సమరయోధుడు, మరణం లేని మహానీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏబీవీపీ అధ్యక్షులు సంతోష్, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో ప్రధాన చౌరస్తాలో గల నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆజాద్ హింద్ పౌజు స్థాపించి, మీరు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వతంత్రాన్ని ఇస్తాను అని స్వతంత్ర ఉద్యమంలో చాటి చెప్పిన మహావీరుడు నేతాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వినయ్, విగ్నేష్, నిఖిల్ రెడ్డి, రవికుమార్, ప్రవీణ్, సుధాకర్, శివ, భవాని ప్రసాద్, అంజి, నరేష్, నితిన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.





**నిజాంపేట్:**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజంలో రక్షక భటులు గా నిలవాలనీ జగన్ అన్నారు. ఈ సందర్భంగా నార్లపూర్ గ్రామంలో సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలో గ్రామ సర్పంచ్ స్వప్న పాల్గొని నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ యువత నేతాజీ ఆశయాల కోసం పని చేయాలని అన్నారు. గ్రామంలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సేవా భావం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ స్రవంతి ఉప సర్పంచ్ రామచంద్రం, వార్డు సభ్యులు మధు, సంజీవులు, పురుషోత్తం, గ్రామప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో శుక్రవారం రోజున నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని కి నూతనంగా ఏర్పాటు చేసిన స్థలంలో ఆయన 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజంలో రక్షక భటులు గా నిలవాలనీ వారు అన్నారు. సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలో కాంగ్రెస్ పార్టీ రెండు మండలాల ఇన్చార్జి రాధా కిషన్ పాల్గొని నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ యువత నేతాజీ ఆశయాల కోసం పని చేయాలని అన్నారు. పిల్లలకు పలకలు పెన్సిల్లు పంపించేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో చింతల స్వామి, రాయపల్లి రవి, మహంకాళి రాజేష్, గ్రామ కార్యదర్శి కవిత, రజిత, లలిత, శ్రీకాంత్, రంగ శేఖర్, బొజ్జ యాదగౌడ్, కమ్మరి రామస్వామి, బత్తుల యాదయ్య, నవీన్, ముష్టి గొల్ల బాలయ్య, గ్రామప్రజలు తదితరులుపాల్గొన్నారు.

**టేక్మాల్:** మండల కేంద్రం లోని గాంధీభవన్లో శుక్రవారం త్రిపుర ఏజెన్సీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర అనిర్వచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు మజాహార్, మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, మాజీ కోఆపరేటివ్ డైరెక్టర్ ఆశీలి విద్యాసాగర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్, మెంబర్లు ప్రభావతి రాజు, సీనియర్ నాయకులు చల్ల అనిల్, యువ నాయకులు నాగులపల్లి సాయి శేషు గౌడ్, చింతశివ, త్రిపుర ఏజెన్సీ ప్రొప్రైటర్ **సంగారెడి:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 జయంతి వేడుకలను సంగారెడ్డి జిల్లా కేంద్రం నేతాజీ నగర్ లో గల నేతాజీ సుభాస్ చంద్రబోష్ విగ్రహానికి ఫోరమ్ నాయకులు పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా పోరమ్ పర్ బెటర్ సంగారెడ్డి అద్యక్షులు శ్రీదర్ మహేంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ నేతాజీ ,స్వాతంత్ర సమరయోదుడు అజాద్ హింద్ పౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ చంద్రబోస్ అని కొనియాడారు. స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా దేశ యువతను చైతన్యం చేసి బారత దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో వేలాది మంది పాల్గొని చేసిన మహనీయులు నేతాజీ సుబాష్ చంద్రబోస్ అన్నారు. ఆయన దైర్య సహసాలు, పోరాట పటిమ నేటి యువతకు పేరణ గా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్, ప్రధాన కార్యదర్శి అమీద్పురం మహేష్ కుమార్ , సహా కార్యదర్శి పాండు రంగం సభ్యులు తాంద్ర రాజు డి.సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు నెలలుగా విధులకు హాజరు కాని అంగన్వాడి టీచర్

**ప్రజాపక్షం/హత్నూర:** హత్నూర మండలం రోయ్యపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అంతారం పోచాగౌడ్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడీ పిల్లలు లేక ఖాళీగా ఉన్న విషయం తెలుసుకుని ఆయాను ప్రశ్నించగా గత నాలుగు నెలలుగా అంగన్వాడీ టీచర్ విధులకుహాజరు కావడం లేదని తెలిపారు. దీంతో కోపించి పోచాగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు ఇవ్వాల్సిన పౌష్టికాహారం ,గ్రుడ్లు, పాలు, ఎక్కడికక్కడ పడి ఉండడం చూసిన సర్పంచ్ తీవ్ర ఆవేదనకు గురయ్యారు. నెలల తరబడి విధులకు హాజరు కాని అంగన్వాడీ టీచర్పై అధికారులకు పిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అంగన్వాడీ కేంద్రం చెత్తకుండిలా మారడం వల్ల పిల్లలు, అనారోగ్యాల పాలవుతారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అంగన్వాడీ టీచర్ పై తగు చర్య తీసుకోవాలని గ్రామ సర్పంచ్ అంతారం పోచాగౌడ్ కోరారు.

## పాటుపట్ల గ్రామానికి రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్



**ప్రజాపక్షం/నిజాంపేట్:**రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య శనివారం నిర్మల్ జిల్లా సొన్ మండలం పాటుపట్ల గ్రామంలో దళితుల భూ అక్రమణపై విచారణ జరుపుతారని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, నిర్మల్ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఒక ప్రకటనలో తెలిపారు. దళితురాలైన పుష్ప తదితరుల భూమిని గ్రామాభివృద్ధి కమిటి ముసుగులో రోడ్డు పేరుతో అక్రమించారన్నారు. విడిసి అన్యాయాన్ని ప్రశ్నించినందుకు దళితులను సాంఘిక బహిష్కరణ చేశారన్నారు.శనివారం సాయంత్రం 4 గంటలకు కమిషన్ గ్రామంలో విచారణ చెస్తారని తెలిపారు. జిల్లా లోని ఎస్సి, ఎస్టి సంఘ సభ్యులు నాయకులు అందరూ హాజరు కావాలని కోరారు నాయకులు కుంటోల్ల వెంకటస్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొంతం మురళీ బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు, ఈరోళ్ళ పురుషోత్తం, దేవుళ్ల మధుకర్, కప్పకంటి సురేష్, అలుగు నరేందర్, రాజేశ్వర్, రత్నయ్య తదితరులు ఉన్నారు.

## ఇంటికి రమ్మంటే వెళ్లి పోయిన కుమారుడు

**ప్రజాపక్షం/రేగోడ్:** స్వగ్రామానికి వెళ్ధామంటే వెళ్లి పోయాడు అంటూ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పోచయ్య కథన మేరకు వివరాల్లోకి పోతే మెదక్ పట్టణంలో నివాసముండే దాసరి చలపతి మూడు నెలలుగా రేగోడ్ మండలంలోని అర్ ఇటిక్యాల గ్రామంలో నివాసం ఉంటున్నాడు పందుల వ్యాపారం చేస్తూ జీవిస్తున్నాడు ఈ నెల 19న చలపతి తల్లి దాసరి శంకరమ్మ అర్ ఇటిక్యాల కు వచ్చి కుమారుని ఇంటికి వెళ్ధమని చెప్పింది తాను ఇంటికి రానని వెళ్లి పోయాడు అప్పటికి నుంచి ఇంటికి రాలేదని బంధువుల వద్ద లేదని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పోచయ్య తెలిపారు ఇంటి నుంచి వెళ్ళనప్పుడు తెలుపు రంగు షర్టు నలుపు రంగు పాయింట్ ధరించి ఉన్నాడని 5.6 ఫీట్ల ఎత్తు కలిగి నలుపు రంగులో ఉంటాడని అన్నారు.

## మేడారం 2026 జాతరకు ఆర్టిసి సర్వం సిద్ధం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ నగర ప్రయాణికులకు శుభవార్త మేడారం 2026 జాతర సందర్భంగా త్రి నగర పట్టణ ప్రయాణికుల సౌకర్యార్థం హనుమకొండ బాలసముద్రం వద్ద గల హయగ్రీవ చారి మైదానం నుండి మేడారం జాతరకు వరంగల్ వన్ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు నడపబడనున్నట్లు డిపో మేనేజర్ పుప్పాల అర్పిత ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్రత్యేక బస్సు సేవలు జనవరి 25, 2026 నుండి జనవరి 31, 2026 వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రయాణ ఛార్జీలు పెద్దలకు రూ. 250,పిల్లలకు రూ. 150లుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులలో నగదు (కాష్) చెల్లింపులు మాత్రమే వర్తించునని, యూపీఐ (యూపీఐ) ద్వారా చెల్లింపులు స్వీకరించబడవు అని స్పష్టం చేశారు.కావున ప్రయాణికులు ఈ ప్రత్యేక బస్సుల సౌకర్యాన్ని వినియోగించుకొని మేడారం జాతరకు సురక్షితంగా, సౌకర్యవంతంగా ప్రయాణించవలసిందిగా కోరారు.

## విద్యుత్ ట్రాన్స్ఫారం కంచ ఏర్పాటు చేయండి

**ప్రజాపక్షం/రేగోడు:**రేగోడు మండల కేంద్రం లోని మక్త వెంకటాపురం గ్రామలో ఉరు చివరలో రోడ్డు పక్కనే విద్యుత్ ట్రాన్సర్ ఉన్నందువలన చుట్టు పక్కల కంచ లేకుండా ఉన్నందువలన చిన్న పిల్లలు మూగజీవులు ప్రమాదాలు జరిగే అవకాలు ఉన్నాయని అన్నారు సంవత్సరాలు గడుస్తున్న అధికారులు పట్టించుకోడం లేదు ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్సర్కు కంచ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పాఠశాలకు సౌండ్ బాక్స్ వైర్లెస్ స్పీకర్ను అందజేత



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబద్ జిల్లా గూడూరు మడంలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అవసరాల కోసం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఆర్ ఎంపి గూడూరు టౌన్ అధ్యక్షుడు భూపతి శ్రీనువాస్ సౌండ్ బాక్స్ వైర్లెస్ స్పీకర్ విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం మల్లయ్య ఉపాధ్యాయ బృందం సునంద కన్న వెంకన్న హరి రజీత అంగన్వాడి టిచర్ పారిజాతం మరియు విద్యార్థులందరు కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ పూర్ణం యాకయ్య శ్రీనివాస్ బొల్లి సారయ్య జన్నూరి వెంకన్న గ్రామ కార్యదర్శి బోడ రమేష్ ధోనికల కుమారస్వామి క్రాంతి తదితరలు పాల్గోన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి:**జిల్లాలోని సంగారెడ్డి ,సదాశివ పేట, కోహిర్, జహీరాబాద్ ,నారాయణఖేడ్, అందోలు, జోగిపేట ,ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారం , గడ్డపోతారం, గుమ్మడిదల, మున్సిపాలిటీల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణి కుముందిని శుక్రవారం సంగారెడ్డి ,మెదక్, సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అన్ని విదాలుగా సన్నద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలోని 11 మున్సిపాలిటీల పరిదిలో మొత్తం 541 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వివరాలను ఇప్పటికే టీపోల్లో నమోదు చేయడం జరిగిందని వచ్చిన అభ్యంతరాలను నిశితంగా పరిశీలించి పరిష్కరించినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రి అందుబాటులో ఉన్నాయని షెడ్యూ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తానా నియమావలి పకడ్బందిగా అమలు అయ్యేల నిఘా ఉంచేందుకు ఎస్టీ, ఎఫ్ఎస్టీ బృందాలను నియమిస్తున్నట్లు తెలిపారు. బ్యాలెట్ బ్యాక్సులు ఎన్నికల సామాగ్రి ,బ్యాలెట్, పేపర్ల ముద్రణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని నామినేషన్ స్వీకరణ కేంద్రాలు పోలింగ్ కేంద్రాలలో కనీస మౌళిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. డిస్ట్రిబ్యూషన్ ,రిసిప్షెన్ కౌటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. రిటర్నింగ్ అదికారులు సహాయ రిటర్నింగ్ అధికారులు నోడల్ అదికారులు ,జోనల్ అదికారులు నియామకానికి అవసరమైన సిబ్బందిని ఇప్పటికి గుర్తించడం జరిగిందన్నారు. సమస్మాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడంతో పాటు సామాగ్రి స్వీకరణ కేంద్రాలు కౌటింగ్ కేంద్రాలు స్ట్రాంగ్ రూమ్లకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణి కుముది మాట్లాడుతూ ఏలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సాఫీగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి మున్సిపల్ కమీషనర్లు ఎన్నికల విభాగం అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతికి కారమైన వ్యక్తికి జైలు శిక్ష

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** తన పొలం చుట్టూ బైండింగ్ వైర్తో అక్రమ విద్యుత్ కలెక్షన్ ఇవ్వడం వలన ఒక వ్యక్తి మరణానికి కారకుడైన వ్యక్తికి మూడు సంవత్స రాల 6నెలలు కారాగార శిక్ష లేదా రూ.1 లక్ష పదివేలు జరిమానా విదిస్తూ భూపాలపల్లి జిల్లా ప్రదాన న్యాయమూర్తి రమేష్ బాబు తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన అంగజాల దేవయ్య తన పొలం చుట్టూ బైండింగ్ వైర్ తో పొలం రక్షణ కొరకు అక్రమంగా విధ్యుత్ కనెక్షన్ ఇవ్వగా 2027 అక్టోబర్ 29న అదే గ్రామస్తుడైన బుర్ల సదయ్య అను వ్యక్తి విధ్యుత్ వైర్ కాలికి తగిలి విధ్యుత్ షాక్ తో అక్కడిక్కడే మరణించాడు. ఈ సంఘటన పై మృతుడు సదయ్య బార్య బుర్ల పద్మ ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి కొయ్యూరు. ఎస్హెచ్ఓ స్వామి కేసు నమోదు చేయగా అప్పటి కాటారం సీఐ శంకర్ రెడ్డి నింధితున్ని అరెస్ట్ చేసి సరి మైన సాక్షాదారాలలో కోర్టులో బార్జ్షీట్ దాఖలా చేయగా ఈ కేసులో విచారణ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వినిపించగా ప్రస్తుత కాటారం సీఐ నాగార్జునరావు, ప్ర స్తుత కాటారం ఎస్సై నరేష్ల పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ వెంకన్న రమేష్ లు సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించారు.ఈకేసులో సమర్దవం తంగా పనిచేసిన అధికారులను ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ అభినందించినారు.